SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 145 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 14-08-2026

## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..
# వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి

**ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్**

- దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం
- మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడి
- అవయవదానంపై చైతన్యం పెంచాలి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వన్యప్రాణుల సంరక్షణ, మిగతా 2లో

## గతంలో కోర్టుకెళ్లిన మీరే.. ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?



- రాయదుర్గం భూముల వేలం తక్షణమే ఆపాలని సీఎంకు హరీశ్ రావు లేఖ
- అవి వారసత్వ, వివాదాస్పద భూములని లేఖలో స్పష్టీకరణ
- గతంలో ఇదే భూముల కోసం కోర్టుకెక్కిన రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని అత్యంత విలువైన రాయదుర్గంలో 10.63 ఎకరాల వార సత్వ భూమి వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మిగతా 2లో

## "అధికార దుర్వినియోగం ఏస్థాయిలో ఉందో
# విరూపాక్షి అక్రమ అరెస్టే ఉదాహరణ.

**కూటమి పాలనలో కుట్ర రాజకీయాలు: వైఎస్ జగన్**

- తప్పులు చేసి రివర్స్ కేసులు పెట్టారు: మాజీ సీఎం జగన్
- రాష్ట్రంలో అధికార దుర్వినియోగం పతాకస్థాయికి చేరిందని, ఇందుకు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్ ఒక ఉదాహరణ అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు...
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు.



కర్నూలు జిల్లా: రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వ అక్రమ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. మిగతా 2లో

## మెరిట్, పారదర్శకత, న్యాయం..
## నియామకాలలో ఇవే ప్రామాణికాలు



- ఏపీలో 16 వేలకుపైగా డీఎస్సీ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం పారదర్శకంగా భర్తీ చేసిందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.
- మెరిట్ అభ్యర్థికి అన్యాయం జరగకూడదన్నదే చంద్రబాబు ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు.
- 20 లక్షల ఉద్యోగాల హామీలో భాగంగానే భారీగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు.

ఏపీలో 16 వేలకుపైగా డీఎస్సీ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం పారదర్శకంగా భర్తీ చేసిందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## గ్రాఫిక్స్ అన్నవాళ్లు
# ఇక్కడకు వచ్చి చూడాలి

**ఇది ఆరంభం మాత్రమే.. గ్రాఫిక్స్ అన్నవాళ్ల కళ్లు తెరిపించేలా అమరావతి**

- అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం
- హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాజధాని నిర్మాణానికి ఐదు కీలక సూత్రాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- భూములిచ్చిన రైతుల త్యాగాన్ని కొనియాడిన చంద్రబాబు
- మూడు రాజధానుల విధానంతో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శ
- 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపు
- అమరావతి రైతులది త్యాగం మాత్రమే కాదు.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అన్న చంద్రబాబు
- శూన్యం నుంచి గొప్ప రాజధానిని నిర్మించుకునే స్థాయికి చేరుకున్నామని వ్యాఖ్య



మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం ఆడిన 'మూడు ముక్కల ఆట'తో అమరావతి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, మిగతా 2లో

## భారతీయ సంస్కృతి
## పరిరక్షణే లక్ష్యం



- భారతీయ సంస్కృతి పరిరక్షణే లక్ష్యమని ఎమ్మెల్యే సుజనా చౌదరి వ్యాఖ్యానించారు.
- దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని కొనియాడారు.
- వారు దేశ స్వాతంత్ర్యాన్ని ఎంతో కష్టపడి తీసుకువచ్చారని పేర్కొన్నారు.

భారతీయ సంస్కృతి పరిరక్షణే లక్ష్యమని ఎమ్మెల్యే సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని కొనియాడారు. మిగతా 2లో

## ట్రంప్ బిగ్ వార్నింగ్: హర్ముజ్ మాదే.. ఇక వదులుకోం!

- పశ్చిమాసియా సంక్షోభంలో కీలక పరిణామం చోటు చేసుకుంది.
- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరింత ముదురుతున్న వేళ.. హర్ముజ్ జలసంధిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ సంచలన వ్యాఖ్యలు చేశారు.



పశ్చిమాసియా సంక్షోభంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరింత ముదురుతున్న వేళ.. హర్ముజ్ జలసంధిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వ్యూహాత్మకంగా మిగతా 2లో

## మరో క్షిపణిని ప్రయోగించిన ఉత్తర కొరియా

- వారం రోజుల్లో రెండో బాలిస్టిక్ క్షిపణి
- దక్షిణ కొరియా, అమెరికా సంయుక్త విన్యాసాలకు నిరసన
- ఉత్తర కొరియా మరోసారి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి కలకలం రేపింది. తూర్పు తీరంలోని వోన్సన్ ప్రాంతం నుంచి జపాన్ సముద్రం వైపు ఉదయం 6 గంటల సమయంలో ఈ క్షిపణిని ప్రయోగించింది.



సియోల్: ఉత్తర కొరియా మరోసారి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి కలకలం రేపింది. తూర్పు తీరంలోని వోన్సన్ ప్రాంతం నుంచి జపాన్ సముద్రం వైపు మిగతా 2లో

## యూనిటీ మాల్ ఒప్పందంపై
## విచారణ జరగాలి



- తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.
- బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు.
- ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీ: తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో మిగతా 2లో

## గోదావరి నీళ్లు
# గట్టిగా ఎత్తిపోయండి

**అసలు ఎత్తిన నీళ్లెన్ని, వదిలిన నీళ్లెన్ని..?**

- ఎక్కడ చూసినా కాళేశ్వరం నీళ్లేనంటూ ఇన్నాళ్లూ విపక్షాల అవాస్తవ ప్రచారం
- ఖర్చయిన కరెంటు ఎంత? లెక్కలు తీయండి
- విపక్షం ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండి
- కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లి నిండుతోంది
- దేవాదుల నుంచి ఎన్నడూ లేనంతగా తొమ్మిది పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నాం
- మిల్లర్ల నుంచి బకాయిలు రాబట్టాల్సిందే!
- మహిళా సంఘాలకు ధాన్యం మిల్లింగ్ బాధ్యతలు
- ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉండే 5 జిల్లాల్లో 'సైలో బ్యాగ్' నిర్మాణాలు.. సమీక్షల్లో సీఎం రేవంత్
- గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.
- ఎల్లంపల్లితోపాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని సూచించారు.



గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితోపాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతోందని చెప్పారు. ఇన్నాళ్లూ ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని విపక్ష నేతలు ప్రచారం చేసుకున్నారని.. దీనిపై అసలు వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ బ్యారేజీల నుంచి మిగతా 2లో

## పోలీసులతో కూడా చంద్రబాబు
## భజన చేయించుకుంటున్నారు



- ఎస్పీలు, సీఐలతో ముఖ్యమంత్రి నేరుగా సమీక్షలు చేయడం సరికాదన్న పేర్ని నాని
- స్థానిక ఎన్నికల్లో పోలీసులను అడ్డగోలుగా వాడుకునేందుకే ఈ సమీక్షలు అని ఆరోపణ
- ప్రియాంక హత్యపై పవన్ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్న

సొంత పార్టీ నేతల భజనతో వచ్చే కిక్ సరిపోక, ఇప్పుడు సీఎం చంద్రబాబు ఏకంగా ఖాకీ దుస్తుల్లో ఉన్న పోలీసుల తోనూ తనను తాను పొగిడించుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత మిగతా 2లో

## ట్రంప్ బిగ్ వార్నింగ్: హర్ముజ్ మాదే.. ఇక వదులుకోం!

అత్యంత కీలకమైన ఈ సముద్ర మార్గంపై పూర్తి నియంత్రణ అమెరికాదేనని.. ఇక మీదట దానిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. హర్ముజ్ జలసంధిపై అమెరికాకు సంపూర్ణ ఆధిపత్యం ఉందని, ఇరాన్ దీనిని ఎదుర్కొనే పరిస్థితిలో లేదని వ్యాఖ్యానించారు. అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని "ఉక్కు గోడ"గా అభివర్ణించారు. అయితే తన పోస్ట్ చివర్లో 'అల్లాహ్‌కు స్తుతి' అంటూ ట్రంప్ ముగించారు. సాధారణంగా ఇస్లామిక్ సందర్భాల్లో వినిపించే ఈ పదబంధాన్ని ట్రంప్ ఇరాన్ అంశాన్ని ప్రస్తావిస్తూ వ్యంగ్య ధోరణిలో ఉపయోగించినట్లు భావిస్తున్నారు.ఇరాన్‌కు నౌకాదళం, వైమానిక దళం బలహీనంగా ఉన్నాయని ట్రంప్ అంటున్నారు. ఇరాన్ సైనికులకు జీతాలు కూడా అందడం లేదని వ్యాఖ్యానించారు. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తీవ్రంగా దెబ్బతిన్నదని, వెనక్కి తగ్గుతోందని పేర్కొన్నారు.ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ కొట్టిపారేసింది. హర్ముజ్ జలసంధిపై అమెరికా పూర్తి నియంత్రణ సాధించిందన్న వాదన వాస్తవాన్ని మార్చలేదని పేర్కొంది. హర్ముజ్ ఇంకా మూసివేసే ఉందని, ఇరాన్ పెట్టిన షరతులు అంగీకరించే వరకు దానిని తిరిగి తెరవబోమని పర్షియన్ గల్ఫ్ స్టేట్ అథారిటీ (ౡ+ఞూ) స్పష్టం చేసింది. అమెరికా అధికారులు పదేపదే చేస్తున్న ప్రకటనలు పరిస్థితిని మార్చలేవని వెల్లడించింది. అమెరికా నౌకాదళ దిగ్బంధం ఎత్తివేయడం, తమ ఆస్తులపై ఆంక్షలు తొలగించడం, యుద్ధ నష్టాలకు పరిహారం చెల్లించడం వంటి డిమాండ్లను ఇరాన్ ముందుకు తెస్తోంది. ఈ షరతులు నెరవేరే వరకు జలసంధి విషయంలో వెనక్కి తగ్గబోమని చెబుతోంది.ప్రపంచ చమురు సరఫరాలో హర్ముజ్ జలసంధి అత్యంత కీలకమైన మార్గం. ఇక్కడ నెలకొన్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. నౌకల రాకపోకలు తగ్గడం, భద్రతా భయాలు పెరగడంతో చమురు ధరలు, రవాణా వ్యయాలపై ప్రభావం కనిపిస్తోంది.ఇరాన్‌తో చర్చల విషయంలో ట్రంప్ భిన్నమైన వైఖరి ప్రదర్శిస్తున్నారు. తాము తక్కువ స్థాయిలో చర్చలు జరుపుతున్నామని, ఇది ఒక చెస్ ఆటలా ఉందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉందని, ద్రవ్యోల్బణం పెరిగిందని పేర్కొన్నారు. అయితే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మాత్రం అమెరికాతో నేరుగా చర్చలు జరగడం లేదని, మధ్యవర్తుల ద్వారా కేవలం సందేశాల మార్పిడి మాత్రమే జరుగుతోందని తెలిపారు.

## మరో క్షిపణిని ప్రయోగించిన ఉత్తర కొరియా

ఉదయం 6 గంటల సమయంలో ఈ క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నుంచి పొంచి ఉన్న ముప్పు దృష్ట్యా ఆయుధ సంసిద్ధత కోసం ఆగస్టు 17న వార్షిక ఉల్చి ఫ్రీడమ్ షీల్డ్ విన్యాసాలను ప్రారంభిస్తామని దక్షిణ కొరియా, అమెరికా ప్రకటించిన రెండు రోజులకే ఈ ప్రయోగం జరిగింది. ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష నిర్వహించడం వారం రోజుల వ్యవధిలో ఇది రెండోసారి. ఆగస్టు 6న ఒక స్వల్ప--శ్రేణి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. అయితే తాజా ప్రయోగ వార్తను మాత్రం ఇంకా ధ్రువీకరించలేదు. ఈ క్షిపణి 700 కిలోమీటర్లకు పైగా ప్రయాణించినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించకుండా ఉత్తర కొరియాను పలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలు నిషేధించినప్పటికీ, ప్యాంగ్యాంగ్ తన క్షిపణి, అణు కార్యక్రమాలను విస్తరిస్తూనే ఉందని, ఉత్తర కొరియా చేసే ఎలాంటి రెచ్చగొట్టే చర్యలనైనా అమెరికాతో సమన్వయంతో తిప్పికొట్టడానికి దక్షిణ కొరియా సిద్ధంగా ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాలను ఆపాలని దక్షిణ కొరియా అధ్యక్ష జాతీయ భద్రతా మండలి కూడా ఉత్తర కొరియాను కోరింది. 2019లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిపిన అత్యంత కీలకమైన దౌత్యం విఫలమైనప్పటి నుంచి ఆ దేశం బాలిస్టిక్, ఇతర ఆయుధాల పరీక్షలను పెంచింది. ఇటీవలి కాలంలో కిమ్ ఉత్తర కొరియా దౌత్య సంబంధాలను విస్తృతం చేశారు. రష్యాతో, చైనాతో సంబంధాలను పటిష్ఠం చేసుకునే చర్యలను పెంచారు. ఉల్చి ఫ్రీడమ్ షీల్డ్ సహా, ఇతర ప్రధాన సైనిక విన్యాసాలు రక్షణాత్మకమైనవని దక్షిణ కొరియా, అమెరికా పదేపదే చెబుతున్నాయి. అయితే గతేడాది విన్యాసాలు మునుపటి కంటే మరింత రెచ్చగొట్టేవిగా ఉన్నాయని ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ పేర్కొన్నారు. అందుకే తాము ముందస్తు, తీవ్రమైన ప్రతిచర్యలు తీసుకోవాల్సి వస్తోందని చెప్పారు. ఆ మేరకే తరచూ ఆయుధ పరీక్షలతో ప్రతిస్పందిస్తున్నారు.

## యూనిటీ మాల్ ఒప్పందంపై విచారణ జరగాలి

జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు.కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయిం చారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలం గాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు.యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని ఆయన పేర్కొన్నారు.

### పోలీసులతో కూడా చంద్రబాబు భజన చేయించుకుంటున్నారు

పేర్ని నాని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయి సీఐలు, ఎస్పీలతో ముఖ్యమంత్రే నేరుగా సమీక్షలు నిర్వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. డీజీపీ అసమర్థుడు కావడం వల్లే చంద్రబాబు రంగంలోకి దిగారా అని ప్రశ్నించారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులను అడ్డగోలుగా వాడుకునేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సీఎం ధైర్యసాహసాలను కొందరు అధికారులు కొనియాడటాన్ని నిలదీస్తూ... నాడు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీని, పదవులను లాక్కోవడమే చంద్రబాబు చూపిన ధైర్యమా అని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడుతూ, డాక్టర్ ప్రియాంకను కారుతో తొక్కి చంపిన దారుణ ఘటనను ఆయన ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలను కేవలం ప్రమాదాలుగా చిత్రీకరిస్తూ కొందరు పోలీసుల తీరుతో ఖాకీ దుస్తుల పరువు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల రక్షణ గురించి మాట్లాడే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రియాంక దారుణ హత్యపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.అమరావతి నిర్మాణం పేరుతో ఛానళ్లకు భారీగా డబ్బులు ఇస్తూ ప్రచార ఆర్భాటాలకు దిగుతున్నారని, ఎమ్మెల్యే క్వార్టర్లను గొప్పగా చూపుతున్న ప్రభుత్వం... రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఎంతమంది ఎమ్మెల్యేలను అందులో ఉంచుతుందో చూద్దామని సెటైర్లు వేశారు. ప్రభుత్వానికి రైతుల భూములు కావాలి కానీ వారి కష్టాలు పట్టడం లేదని, వెంటనే కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా చేసిన ఆరోపణలపైనా పేర్ని నాని ఘాటుగా స్పందించారు.

### మెరిట్, పారదర్శకత, న్యాయం.. నియామకాలలో ఇవే ప్రామాణికాలు

మెరిట్ అభ్యర్థికి అన్యాయం జరగకూడదన్నదే చంద్రబాబు ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల హామీలో భాగంగానే భారీగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. డీఎస్సీపై వచ్చిన వందల కేసులను చట్టపరంగా అధిగమించి నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు ప్రతిపక్షం అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు.గత ప్రభుత్వ హయాంలో ూ్రూాజ గ్రూప్ 1పై సిట్ నివేదిక తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తిందని మంత్రి తెలిపారు. 'అర్హత లేని వ్యక్తులతో మూల్యాంకనం చేయించారన్న ఆరోపణలపై సమాధానం ఏది? ప్రైవేట్ రిసార్టులో ఆన్సర్‌షీట్ల మూల్యాంకనం ఎందుకు జరిగింది? సీసీ కెమెరాలు, అధికారిక పర్యవేక్షణ లేకుండా మూల్యాంకనం ఎలా జరిగింది? ూ్రూాజ ఆధీనంలో ఉండాల్సిన ఆన్సర్‌షీట్లు ప్రైవేట్ ప్రదేశానికి ఎలా చేరాయి? వ్యక్తిగత **Gmail ఖాతాలT, Google Drive** ద్వారా మూల్యాంకనం జరిగిందన్న ఆరోపణలకు వివరణ ఏది?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మూల్యాంకన ప్యానల్ అర్హతలపై వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సిట్ గుర్తించిన మార్కుల వ్యత్యాసాలపై పూర్తి వాస్తవాలు బయటపెట్టాలని మంత్రి అన్నారు. ఓఎంఆర్ షీట్లలో దిద్దుబాట్లు, వైట్‌నర్ వినియోగంపై ఫోరెన్సిక్ నివేదిక ఏమి చెబుతోందని అడిగారు. సంతకాలు సరిపోని దిద్దుబాట్లు, వేర్వేరు ఇంకుల వినియోగంపై విచారణ అవసరమన్నారు. ఒకే ఆన్సర్‌షీట్‌లో వేర్వేరు ఇంకులు ఎందుకని ప్రశ్నిస్తూ.. దీనిపై బాధ్యత ఎవరిదని నిలదీశారు.

## భారతీయ సంస్కృతి పరిరక్షణే లక్ష్యం

వారు దేశ స్వాతంత్ర్యాన్ని ఎంతో కష్టపడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. 'హర్ ఘర్ తిరంగా' యాత్ర దేశంలో గత పదేళ్ల నుంచి జరుగుతుందని ప్రస్తావించారు. గురువారం విజయవాడలోని భవానీపురంలో 60 అడుగుల త్రివర్ణ పతాకంతో తిరంగా రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడారు.భారతదేశం మీద ప్రతి ఒక్క పౌరుడికి కూడా ఒక అభ్యుదయ భావం, భక్తి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మన దేశ సంప్రదాయాలు, సంస్కారాలను మరిచిపోకుండా ఉండటానికి తిరంగా రన్‌ను ప్రారంభించారని పేర్కొన్నారు. పిల్లలందరితో ఈ భవానీపురం రోడ్డులో తిరంగా యాత్ర గొప్పగా జరిగిందని చెప్పుకొచ్చారు. పిల్లలందరికీ దేశభక్తి ఎందుకు ముఖ్యమనేది కూడా తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్కూళ్లలో, కాలేజీల్లో కూడా తిరంగా యాత్ర గురించి వివరించాలని తెలిపారు. మన భారతీయ సంస్కృతి సంస్కారాన్ని ఎలా కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ 'హర్ ఘర్ తిరంగా' యాత్ర చేపట్టామని ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు.

# గోదావరి నీళ్లు గట్టిగా ఎత్తిపోయండి

ఎత్తిపోసిన నీళ్లెన్ని, కిందకు వదిలేసిన నీళ్లెన్ని, వాడుకున్న నీళ్లెన్ని అనే వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని చెప్పారు. బుధవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్చార్డీ)లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "2019 నుంచి 2023 మధ్య రాష్ట్రంలో ఎక్కడ నీళ్లు కనిపించినా కాళేశ్వరం నీళ్లేనని ప్రచారం చేసుకున్నారు. 2019లో కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపూర్తయింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ కుంగింది, అన్నారం, సుందిళ్లలో సీపేజీలు బయటపడ్డాయి. 2019 నుంచి 2023 దాకా కాళేశ్వరం బ్యారేజీల నుంచి ఎన్ని నీళ్లను ఎత్తిపోశారు? మళ్లీ కిందికి వదిలేసిన నీళ్లెన్ని? ఎన్ని టీఎంసీలను వినియోగించారు? ఎత్తిన నీటి కోసం ఎంత విద్యుత్ ఖర్చయిందనే సమగ్రమైన లెక్కలు తీసి ప్రజల ముందుంచాలి" అని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికారులు.. ఐదేళ్లలో 161.36 టీఎంసీలను ఎత్తిపోశారని, కానీ వరద రావడంతో ఎత్తిపోసిన నీటిలో 60 టీఎంసీలకుపైగా మళ్లీ నదిలోకే వదిలేశారని వివరించారు. అయితే ఈ వివరాలపై సమగ్రమైన లెక్కలు తీయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. మేడిగడ్డ నుంచి ఎత్తిపోయకుండా నీళ్లన్నీ వదిలేస్తున్నారని విపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని.. కాళేశ్వరం లేకుండానే ఎల్లంపల్లికి 43 టీఎంసీల వరద వచ్చిందని గుర్తుచేశారు. అందులో మిడ్‌మానేరుకు 17 టీఎంసీలను ఎత్తిపోశామని.. మరో 20 టీఎంసీలకుపైగా నదిలోకి వదిలేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. గోదావరి జలాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేనివిధంగా తొమ్మిది పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని చెప్పారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టులకు సంబంధించి ఇంకా ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

గట్టు సామర్థ్యం 3 టీఎంసీలకు పెంపు

గట్టు రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.03 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచాలని, ఈ మేరకు ప్రతిపాదనలను 14న జరిగే కేబినెట్ భేటీలో పెట్టాలని సీఎం ఆదేశించారు. గుడెందొడ్డిలో పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు అవకాశాలపై అధ్యయనం కోసం కన్సల్టెన్సీని నియమించాలన్నారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో ఆయకట్టు కోసం అవసరమైన ప్రతిపాదనలను మంత్రివర్గం ముందుంచాలన్నారు.

కాళేశ్వరం బ్యారేజీల్లో డయాఫ్రం వాల్: మంత్రి ఉత్తమ్

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీల ఎగువ, దిగువ భాగంలో డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని సమావేశంలో మంత్రి ఉత్తమ్ వివరించారు. సీకెంట్ పైల్స్‌లో లోపాలు, డి జైన్‌లో సమస్యలు, నిర్వహణలోపాలతో బ్యారేజీలు విఫలమయ్యాయని పరీక్షల్లో తేలిందని చెప్పారు. డయాఫ్రం వాల్ నిర్మాణంతో సీపేజీలను అడ్డుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ అంశంలో ఎన్డీఎ?సఏతో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

కాళేశ్వరంతో వరి రికార్డు ఉత్పత్తికి సంబంధం లేదు: సీఎం

తెలంగాణలో వరి ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కారణంకాదని.. గత పదేళ్లలో మంచి వర్షాలు, సాగునీటి లభ్యత పెరగటం, రైతు రుణమాఫీ, రైతుభరోసా, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు కేంద్రిత విధానాలతోనే ధాన్యం ఉత్పత్తి పెరిగిందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య 'ఆంధ్రజ్యోతి' ఎడిటోరియల్ పేజీలో చేసిన విశ్లేషణను సీఎం బుధవారం తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. రాష్ట్రంలో రైతులు గత కొన్నేళ్లలో సుమారు 15 లక్షల కొత్త బోర్లు వేశారని, వాటిద్వారా అదనంగా 40 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి, వారి సంక్షేమం, ఆదాయంలో మార్పు కాంగ్రెస్ పాలనలోనే ప్రారంభమైందన్నారు.ఎనిమిది నుంచి పది అడుగుల వెడల్పుతో.. 60 నుంచి 90 మీటర్ల పొడవుతో.. భారీ సంచుల్లా ఉండే నిర్మాణాలనే 'సైలో బ్యాగ్స్' అంటారు. ఒక్కో సైలో బ్యాగ్‌లో 250 టన్నుల వరకు ధాన్యం నిల్వ చేయవచ్చు. నీళ్లు, కాంతి చొరబడకుండా ఉండే ప్రత్యేకమైన ప్లాస్టిక్ పాలిమర్లతో ఈ బ్యాగులను రూపొందిస్తారు.

# గ్రాఫిక్స్ అన్నవాళ్లు ఇక్కడకు వచ్చి చూడాలి

30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు.

అసెంబ్లీలో ఒక మాట.. బయట మరో నాటకం

గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అమరావతిని చంపేయాలని చూశారని, ఈ క్రమంలో రైతుల త్యాగాలను అవమానించారని మండిపడ్డారు.

గ్రాఫిక్స్ అన్నవాళ్లే తలదించుకుంటారు

అమరావతి నిర్మాణ ప్రణాళికలను 'గ్రాఫిక్స్' అని ఎగతాళి చేసిన వారిపై చంద్రబాబు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "మేము ప్రపంచ స్థాయి నమూనాలతో ఐకానిక్ భవనాలు ప్లాన్ చేస్తే, వాటన్నిటినీ గ్రాఫిక్స్ అన్నారు. ఆ గ్రాఫిక్స్ నిజమైతే వారి పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈరోజు ప్రారంభమైన ఈ రాజమార్గమే వారికి సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి సహకరించిన సింగపూర్ ప్రభుత్వంపై కూడా గత పాలకులు వేధింపులకు పాల్పడ్డారని, వారిని కూడా ఇబ్బంది పెట్టే దుస్థితికి దిగజారారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్జాతీయంగా రాష్ట్ర పరువును మంటగలిపారని విమర్శించారు.

రైతుల ఉద్యమం చారిత్రాత్మకం

అమరావతి కోసం రైతులు చేసిన పోరాటాన్ని చంద్రబాబు కొనియాడారు. "చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమం ఏదైనా ఉందంటే అది అమరావతి రైతుల ఉద్యమమే. మీరు పడిన కష్టాలు నేను కళ్లారా చూశాను. మీకు అండగా నిలవడానికి పార్టీ ఖాతాలో డబ్బులు లేని సమయంలో నేను జోలె పట్టి డబ్బులు వసూలు చేసి న్యాయపోరాటానికి సహకరించాను. నా భార్య సైతం తన చేతి గాజులు తీసి ఉద్యమానికి విరాళంగా ఇచ్చింది. అలాంటి మీ త్యాగాల పునాదులపైనే ఈ రాజధాని మళ్లీ నిలబడుతోంది. మీ పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చిన్న చిన్న న్యాయపరమైన అడ్డంకులు సృష్టించి ప్రాజెక్టును ఆపాలని చూసినా, ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని హైకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి

అమరావతి కేవలం ఒక నగరం కాదని, అదొక అద్భుతమైన భవిష్యత్ దర్శనమని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రధాన సూత్రాలతో దీనిని నిర్మించనున్నట్లు తెలిపారు.

1. నో పోల్స్ సిటీ: రోడ్లపై కరెంట్ స్తంభాలు, వైర్లు కనిపించకుండా అండర్‌గ్రౌండ్ డక్ట్ వ్యవస్థ.
2. బ్లూ సిటీ: కృష్ణా, గోదావరి జలాలతో నగరం మొత్తం నీటి వనరులతో కళకళలాడటం.
3. గ్రీన్ సిటీ: 50 శాతానికి పైగా పచ్చదనంతో, అత్యుత్తమ జీవవైవిధ్యంతో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపడం.
4. గ్రీన్ ఎనర్జీ: సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలతో 'నెట్ జీరో కార్బన్' నగరంగా తీర్చిదిద్దడం.
5. నాలెడ్జ్ ఎకానమీ: డీప్ టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, ఉన్నత విద్యాసంస్థలతో విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మార్చడం.

ఈ ఐదు సూత్రాలతో అమరావతిని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచంలోని టాప్-5 రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్ సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్‌నిర్మించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిస్వార్థంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈరోజు వేసింది మొదటి అడుగేనని, ఇకపై అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను నెరవేర్చే సంకల్ప సిద్ధికి కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

"అనే నేను" - ప్రతి పౌరుడూ సైనికుడే

2047 నాటికి భారతదేశం వికసిత భారత్‌గా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఈ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరూ '... అనే నేను' (మీ పేరు చెప్పుకుని) అని ఒక సంకల్పం తీసుకోవాలి. మీ అభివృద్ధి, మీ కుటుంబం, మీ రాష్ట్రం, మీ దేశం కోసం ఏం చేస్తారో ప్రతిజ్ఞ చేయాలి. ఆ సంకల్పాన్ని ప్రతిరోజూ గుర్తుచేసుకుంటూ పనిచేయాలి. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడం అంటే యుద్ధాలు చేయడం కాదు. రైతు బాగా పంట పండిస్తే, విద్యార్థి బాగా చదువుకుంటే, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో రాణిస్తే అదే నిజమైన దేశభక్తి" అని స్పష్టం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, తిరంగా ర్యాలీలతో స్ఫూర్తిని నింపాలని కోరారు.ముఖ్యమంత్రి తన ప్రసంగం చివర్లో, ఈ రహదారి ప్రారంభోత్సవం అభివృద్ధి ప్రస్థానంలో తొలి అడుగు మాత్రమేనని, ఇక్కడి నుంచి ప్రతి రోజూ అమరావతి నిర్మాణం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు.

## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు.. వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి

మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణ పై కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు.అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలతో పాటు ఏడు ప్రత్యేక వన్యప్రాణుల అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించడంతో పాటు 30కి పైగా ప్రత్యేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏనుగుల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారుప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా అవయవదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు. అవయవాలను దానం చేయాలనే ఒక చిన్న నిర్ణయం మరొకరికి పునర్జన్మను ప్రసాదిస్తుందని, ఇది అత్యంత శక్తివంతమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.అవయవదానం ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, తద్వారా మరింత మంది పౌరులు అవయవదాతలుగా మారేలా స్ఫూర్తిని నింపాలని పవన్ కల్యాణ్ కోరారు. "ఒక వ్యక్తి తన జీవిత కాలాన్ని పొడిగించుకోలేని స్థితిలో, మరొకరికి ప్రాణదానం చేయడం ద్వారా తన జీవితానికి ఒక సార్థకతను చేకూర్చుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.ప్రతి దానం ఒక నిరీక్షణకు భరోసా అని, ప్రతి దాత తమ మరణానంతరం ఒక గొప్ప వారసత్వాన్ని విడిచి వెళ్తారని పవన్ పేర్కొన్నారు. సమాజంలో అవయవదానం పట్ల ఉదారతను పెంపొందించే సంస్కృతిని అందరం కలిసి నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. "ప్రాణదానం చేయండి.. ఆశను నింపండి, జీవితాలను కాపాడండి" అంటూ తన సందేశంలో పేర్కొన్నారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడి గా వ్యవహరిస్తోంది. సీఎం సోదరులు ఏ హోదాతో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు" అంటూ దుయ్యబట్టారు. "సీఎం సోదరుల వ్యవహారశైలిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం. రాష్ట్రంలో సీఎం రేవంత్ సోదరులకు ప్రత్యేక రూల్స్ ఎందుకు?. సీఎం రేవంత్‌రెడ్డి దోపిడీని ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. చదువు రాని రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లుతో కంపెనీలు పెట్టారు. ఆ కంపెనీలో ఒక్క ఎంప్లాయ్ లేరు.. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు కేటాయింపు. 200 కోట్ల విలువ చేసే స్థలాన్ని 7 వేల కోట్లకి కేటాయించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆ కంపెనీకి కొండల్ రెడ్డికి సంబంధం లేదని ఎలా చెబుతారు?మీ శాఖలో ఏం జరుగుతుందో శ్రీధర్ బాబుకి తెలియదా? లేక సీఎం ఒత్తిడికి తలొగ్గరా? కొండల్ రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్ళారు. ఈ భూ కేటాయింపులను వదలం.

## "అధికార దుర్వినియోగం ఏస్థాయిలో ఉందో విరూపాక్షి అక్రమ అరెస్టే ఉదాహరణ.

అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. కుట్ర రాజకీయాలు చేస్తూ.. విరూపాక్షిని అరెస్ట్ చేయించారని.. చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారంటూ నిలదీశారు. "అధికార దుర్వినియోగం ఏస్థాయిలో ఉందో విరూపాక్షి అక్రమ అరెస్టే ఉదాహరణ. ఏపీలో బాధితులే నిందితులవుతున్నారు. దాడికి గురైనవారిపైనే కేసులు పెడుతున్నారు. బాధితులకు ఎవరైనా అండగా నిలబడితే వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. ఇంటిని ధ్వంసం చేసి మరీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. చంద్రబాబు డైరెక్షన్‌లో వందల మంది పోలీసులు.. దొంగల మాదిరి విరూపాక్షి ఇంటి కిటికీలను ధ్వంసం చేశారు. తలుపులు పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు."గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై 3 కేసులు పెట్టారు. ఒక కేసులో 34 మందిని ఇరికించారు. రెండో కేసులో మరో 14 మందిని చేర్చారు. మూడో కేసులో మరో 12 మందిని ఇరికించారు. మొత్తం 38 మందిని జైలుకు పంపారు" అని వైఎస్ జగన్ మండిపడ్డారు.రాష్ట్రంలో అధికార దుర్వినియోగం పతాకస్థాయికి చేరిందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి(ౡ ఙుూఞుఅ వీశీఞుఅ =వఎఎఎ) అన్నారు. ఇందుకు ఎమ్మెల్యే విరూపాక్షి(మీూా ఎఅతీబజుఖుఎంప్ట్రఅ) అరెస్ట్ ఒక ఉదాహరణ అని ఆయన ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లా జైలులో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. బాధితులపైనే పోలీసులు కేసు పెడుతున్నారని మండిపడ్డారు. "ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెట్టారు. ఎమ్మెల్యే అయినా అర్ధరాత్రి పూట కూడా అరెస్ట్ చేస్తున్నారు. ఇళ్లులు ధ్వంసం చేసి మరీ జైల్లో పెడుతున్నారు." అని జగన్ ఆరోపించారు.

రాష్ట్రంలో పరిస్థితులు దారుణం...

"గాంధీ పుట్టిన దేశంలో ఇదేనా ప్రజాస్వామ్యమంటే, రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ఇంటిపై వందలమంది పోలీసులతో అర్ధరాత్రి చంద్రబాబు డైరెక్షన్‌తో డోర్లు పగలకొట్టి, సీసీ టీవీ ఫుటేజులను కూడా తీసుకెళ్లారు. మనుషులు సంచారంలేని అర్ధరాత్రి 2.45కు దొంగలమాదిరిగా ఇంట్లో చొరబడి ఎమ్మెల్యేను కిడ్నాప్ చేశారు. ఎమ్మెల్యే ఏమైనా ఉగ్రవాది. నోటీస్ ఇస్తే ఆయన రాడా..?. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై మూడు కేసులు పెట్టారు. ఓ కేసులో 30 మందిని నిందితులుగా చేర్చారు. మరో కేసులో మొత్తం 38 మందిని చేర్చారు." అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మరింత ఉద్ధృతం చేశారు. సీఎం సోదరుడికి సంబంధముందని ఆరోపిస్తున్న టెస్సారక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపుల విషయంలో రూ. 200 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి 'అనుముల హబ్స్' ఏర్పాటులో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.బుధవారం ఈ అంశంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ స్పందించారు. "తాము నిజమైన స్టార్టప్‌ల అభివృద్ధి కోసం టీ-హబ్ నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం కుటుంబ సభ్యులతో నడిచే, సున్నా ఆవిష్కరణలు, సున్నా ఉద్యోగులతో కూడిన స్కామ్.. అదేనండీ స్కీమ్ అయిన 'అనుముల హబ్స్' సృష్టిస్తున్నారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు, ఎలాంటి ప్రశ్నలు లేకుండా చౌక ధరకే ప్రభుత్వ భూమిని కేటాయిస్తారు. సున్నా పెట్టుబడితో రాత్రికి రాత్రే రూ. 200 కోట్లు సంపాదించినందుకు అనుముల కొండల్ రెడ్డిని 'శతాబ్దపు ఆవిష్కర్త'గా ప్రకటించాలి" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల నుంచి కోట్లాది రూపాయలు సంపాదించే ఈ మ్యాజిక్ ట్రిక్‌ను కేవలం అనుముల కుటుంబానికే పరిమితం చేయకుండా తెలంగాణ యువతకు కూడా నేర్పించాలని మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డిలను ఉద్దేశించి అన్నారు.

## గతంలో కోర్టుకెళ్లిన మీరే.. ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?

టి. హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేడు ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండిం చారు.గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగ భరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ భూముల నుంచి రాయదుర్గంలోని వారసత్వ రాతి ప్రదేశాల వరకు తెలంగాణ విలువైన ప్రజా ఆస్తులకు ప్రమాదం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు."వేలం వేయాలని ప్రతిపాదించిన రాయదుర్గం పాన్‌మక్తా గ్రామంలోని సర్వే నంబర్ 83ని ఇప్పటికే హెరిటేజ్ సైట్‌గా ప్రకటించారు. దీని యాజమాన్య హక్కులపై ఎస్బీఐ, వక్ఫ్ బోర్డు మధ్య న్యాయవివాదాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి కేసులు పరిష్కారం కానప్పుడు థర్డ్ పార్టీ ప్రయోజనాలు కల్పించవద్దని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది" అని హరీశ్ రావు తన లేఖలో గుర్తుచేశారు. ఇదే భూముల పరిరక్షణ కోసం 2020లో రేవంత్ రెడ్డి కోర్టులను ఆశ్రయించారని చెప్పారు. "అప్పుడు కోర్టుకెక్కిన మీరే, ఇప్పుడు సీఎం అయ్యాక వివాదాస్పద ఆస్తిపై థర్డ్ పార్టీ హక్కులు ఎలా కల్పిస్తారు?" అని ప్రశ్నించారు.ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలను ఎకరాకు రూ. 237 కోట్ల చొప్పున వేలం వేయగా, ఆ భూమిపై ఎస్బీఐ యాజమాన్య హక్కులను ప్రకటించిందని, ఈ అంశం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉందని హరీశ్ రావు తెలిపారు. ఈ కేసు తేలకుండానే, అదే సర్వే నంబర్‌లోని మరో 10.63 ఎకరాలను వేలం వేయడం పరిపాలనా విచక్షణను, ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నిస్తోందని విమర్శించారు.భూమి యాజమాన్య హక్కులు చట్టబద్ధంగా తేలే వరకు ఎలాంటి వేలం, బదిలీ, రిజిస్ట్రేషన్ లేదా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవద్దని ఆయన డిమాండ్ చేశారు. వారసత్వ ఆస్తికి సంబంధించిన రికార్డుల గల్లంతుపై విచారణ జరిపించాలని, వక్ఫ్ రికార్డుల మాయంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం ఈ విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు స్పష్టం చేశారు.లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ పరిణామంపై ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని ఘాటు విమర్శలు చేశారు. అమెరి కాలో అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా ఇతరుల పై నమోదైన దాదాపు రెండేళ్ల నాటి క్రిమినల్ కేసును న్యూయార్క్‌లోని ఫెడరల్ న్యాయమూర్తి సోమవారం కొట్టివేశారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలను అందించాలి



**డోన్ టౌన్, ఆగస్టు 13,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని 6వ వార్డు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 18వ రోజు విజయవంతంగా కొనసాగింది. డోన్ ఎమ్మెల్యేకోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఈ పర్యటనలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. గతరెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అద్భుతమైన అభివృద్ధిని, ప్రతి ఇంటికీ అందిన సంక్షేమ పథకాల ఫలితాలను ఆయన ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రజలు తమ దృష్టికి తెచ్చిన స్థానిక సమస్యలను ఆయన ఎంతో శ్రద్ధగా ఆలకించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు బలమైన భరోసా కల్పించారు. ఎమ్మెల్యే పర్యటనకు స్థానిక మహిళలు, వృద్ధులు యువత నుండి ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రజలు చూపించిన అపూర్వ ఆదరణ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రేణుక దేవి, వార్డ్ ఇంచార్జ్ సుదీష్ రాజా, పట్టణ అధ్యక్షుడు టి. ఈ. రాఘవేంద్ర గౌడ్, హరికిషన్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# డోన్ లో జాతీయ జెండాలతో ఘనంగా సైకిల్ ర్యాలీని ప్రారంభించిన కోట్ల








**డోన్ టౌన్, ఆగస్టు 13,(సీమ కిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రలో భాగంగా డోన్ పట్టణంలో జాతీయ జెండాలతో ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలీ దేశభక్తి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను మరింతగా పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది. ర్యాలీని డోన్ ఎమ్మెల్యే సైకిల్ ర్యాలీని జండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోట్ల జాతీయ జెండాలను చేతబట్టి సైకిళ్లపై ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, యువత, విద్యార్థులు, ప్రజలు దేశభక్తిని చాటుకున్నారు. ర్యాలీ సాగిన మార్గాల్లో 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలు మార్మోగడంతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే తిరంగా యాత్రతో డోన్ లో జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ



**డోన్ టౌన్, ఆగస్టు 13,(సీమ కిరణం న్యూస్):** డోన్ బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన జ్ఞానజ్యోతి రెండవ,మూడవ సంవత్సరం శిక్షణలో భాగంగా మొదటి స్పెల్ చివరి రోజున ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి -2 రఘునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్నటువంటి మెలకువలను అంగన్వాడీ కేంద్రాలలో పటిష్టంగా అమలు పరిచి పిల్లల మేధో వికాసానికి వారి సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఐసిడిఎస్ సిడిపిఓ శంషాబాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పిల్లల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు చాలా దోహదపడతాయని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న మెలకువలను అంగన్వాడీ సెంటర్లలో పటిష్టంగా అమలుపరిచి పిల్లల అభివృద్ధికి దోహదపడాలని చెప్పారు. అలాగే శిక్షణ అందించిన డిఆర్పిల సుమన్, హాజీ, మస్తాన్ వలి, జగన్నాథ్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు పరమేశ్వరమ్మ, తిప్పమ్మ, ఉమారాణి లు మరియు అంగన్వాడి కార్యకర్తలుపాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము మున్సిపల్ కమిషనర్



**డోన్ టౌన్, ఆగస్టు 13,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని గుత్తి రోడ్‌లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బి సి బాలికల గురుకుల పాఠశాల రెసిడెన్షియల్ ఢ జూనియర్ కాలేజీలో నెలకొన్న నీటి సమస్యను మునిసిపల్ కమిషనర్ కాశిరెడ్డి నరేష్ రెడ్డి స్వయంగా పరిశీలించారు . విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి.ఈ. రఘు , ఏ.ఈ. సురేష్ , ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# స్మార్ట్ శ్రామిక మిషన్ జాబ్ మేళా




**కర్నూలు, ఆగస్టు 13, ( సీమకిరణం న్యూస్ ) :** అసంఘీటీత కార్మికులకు శిక్షణ మరియు కర్నూలు, ది మౌర్య ఇన్ భాగ్యనగర్ నందు స్మార్ట్ శ్రామిక మిషన్ ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. జాబ్ మేళా కు జిల్లాలోని అన్ని మండలాలకు మండల శ్రామిక మిత్ర, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ పోస్టుల కొరకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. మండల పరిధిలో గల అసంఘటిత కార్మికులకు శిక్షణ నైపుణ్య అభివృద్ధి చేయుట మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం బ్యాంకు సేవలకు అనుసందించడం వారి కర్తవమని సంస్థ డైరెక్టర్లు శ్రీనివాసరావు మరియు డాక్టర్ పి సూర్య నాగేంద్ర లు తెలియజేశారు. జాబ్ మేళాకు సుమారు 250 మంది అభ్యర్థులు హాజరైనట్లు చెప్పారు. ఎంపిక కాబడిన వారికి త్వరలో శిక్షణ పూర్తి చేసి నియమకాలు అందిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ స్థానిక మిషన్ హెచ్ఆర్ ప్రసిద్ధులు హరి, నైమీషా, ఉష తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని, జాతీయతను కాపాడుకుందాం

## ఎంఈఓలు మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర నాయక్





**ప్యాపిలి, ఆగస్టు 13 (సీమ కిరణం న్యూస్):** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ప్యాపిలి మండల విద్యాధికారులు మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర నాయక్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన 'వికసిత్ భారత్--2047' కార్యక్రమంలో భాగంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్యాపిలి మండల కేంద్రంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జాతీయ జెండాల ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే క్రమంలో నేటి విద్యార్థులే రేపటి పునాదులని, విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక స్పృహను వారికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానజ్యోతి' శిక్షణకు హాజరు అనంతరం స్థానిక పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తల కోసం నిర్వహిస్తున్న 'జ్ఞానజ్యోతి' శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓలు పరిశీలించారు. పిల్లల తొలి దశ వికాసంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానంతో పాటు మంచి అలవాట్లను పిల్లల్లో పెంపొందించేందుకు 'జ్ఞానజ్యోతి' శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పిల్లలకు నాణ్యమైన పునాది విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, 'జ్ఞానజ్యోతి' శిక్షణ రిసోర్స్ పర్సన్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవింగ్స్ అకౌంట్లో ఎక్కువ డబ్బులు దాచుకుంటున్నారా.. జాగ్రత్త.. ఈ పరిమితి దాటితే ఐటీ నోటీసులు..

















సేవింగ్స్ అకౌంట్లో ఎంతవరకు నగదు దాచుకోవచ్చు.. ఒక పరిమితి దాటితే ఐటీ శాఖ నుంచి నోటీసులు వస్తాయా..? అనే అనుమానాలు చాలామందిలో ఉంటాయి. కానీ ప్రస్తుత నిబంధనల ప్రకారం సేవింగ్స్ అకౌంట్లో ఎంత అయినా దాచుకోవచ్చు. కానీ ఒక లిమిట్ దాటితే ఐటీ శాఖ నిఘా పెడుతుంది. ప్రతీఒక్కరికీ సేవింగ్స్ అకౌంట్ అనేది తప్పనిసరిగా ఉంటుంది. రోజువారీ ఖర్చుల కోసం లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఈ అకౌంట్‌ను ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. మన దేశంలో దాదాపు 90 కోట్ల మందికి సేవింగ్స్ అకౌంట్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం జన్ ధన్ యోజన పథకం ప్రవేశపెట్టి జీరో అకౌంట్స్ జారీ చేయడం ప్రారంభించిన తర్వాత సేవింగ్స్ అకౌంట్ల సంఖ్య దేశంలో మరింత పెరిగింది. సేవింగ్స్ అకౌంట్ ద్వారా సులభంగా ఎప్పుడైనా లావాదేవీలు జరుపుకోవచ్చు. ప్రతీఒక్కరికీ సేవింగ్స్ అకౌంట్ అనేది తప్పనిసరిగా ఉంటుంది. రోజువారీ ఖర్చుల కోసం లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఈ అకౌంట్‌ను ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. మన దేశంలో దాదాపు 90 కోట్ల మందికి సేవింగ్స్ అకౌంట్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం జన్ ధన్ యోజన పథకం ప్రవేశపెట్టి జీరో అకౌంట్స్ జారీ చేయడం ప్రారంభించిన తర్వాత సేవింగ్స్ అకౌంట్ల సంఖ్య దేశంలో మరింత పెరిగింది. సేవింగ్స్ అకౌంట్ ద్వారా సులభంగా ఎప్పుడైనా లావాదేవీలు జరుపుకోవచ్చు. అయితే సేవింగ్స్ అకౌంట్లో ఎంతవరకు నగదు ఉంచుకోచ్చనే విషయంపై ఎలాంటి పరిమితి లేదు. ఎన్ని డబ్బులైనా మీరు దాచుకోవచ్చు. చాలామంది పెద్ద మొత్తంలో నగదు జమ చేయడం లేదా విత్ డ్రా చేయడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇలాంటి సమయంలో ఇన్కమ్ ట్యాక్స్ నోటీసులు అందుకోవడం లాంటిది జరుగుతూ ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్లో ఎంత అయినా దాచుకునే సౌకర్యం ఉన్నప్పటికీ.. ఐటీ శాఖ కొన్ని రూల్స్ ప్రవేశపెట్టింది. అయితే సేవింగ్స్ అకౌంట్లో ఎంతవరకు నగదు ఉంచుకోచ్చనే విషయంపై ఎలాంటి పరిమితి లేదు. ఎన్ని డబ్బులైనా మీరు దాచుకోవచ్చు. చాలామంది పెద్ద మొత్తంలో నగదు జమ చేయడం లేదా విత్ డ్రా చేయడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇలాంటి సమయంలో ఇన్కమ్ ట్యాక్స్ నోటీసులు అందుకోవడం లాంటిది జరుగుతూ ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్లో ఎంత అయినా దాచుకునే సౌకర్యం ఉన్నప్పటికీ.. ఐటీ శాఖ కొన్ని రూల్స్ ప్రవేశపెట్టింది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలకు మించి సేవింగ్స్ అకౌంట్ నుంచి విత్ డ్రా చేసినా లేదా జమ చేసినా మీ లావాదేవీ వివరాలను బ్యాంకులు ఐటీ శాఖకు పంపుతాయి. మీకు వచ్చే ఆదాయం, మీ లావాదేవీలకు మధ్య పొంతన లేకపోతే ఐటీ శాఖ నోటీసులు జారీ చేయవచ్చు. మీ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను అడగవచ్చు. పెద్ద మొత్తంలో డబ్బులు మీకు ఎక్కడ నుంచి వచ్చాయనే వివరాలను ప్రశ్నించవచ్చు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలకు మించి సేవింగ్స్ అకౌంట్ నుంచి విత్ డ్రా చేసినా లేదా జమ చేసినా మీ లావాదేవీ వివరాలను బ్యాంకులు ఐటీ శాఖకు పంపుతాయి. మీకు వచ్చే ఆదాయం, మీ లావాదేవీలకు మధ్య పొంతన లేకపోతే ఐటీ శాఖ నోటీసులు జారీ చేయవచ్చు. మీ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను అడగవచ్చు. పెద్ద మొత్తంలో డబ్బులు మీకు ఎక్కడ నుంచి వచ్చాయనే వివరాలను ప్రశ్నించవచ్చు. దీంతో మీ అకౌంట్లో పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు నిర్వహిస్తుంటే వాటికి సంబంధించిన ఆధారాలను భద్రపర్చుకోండి. ఇక కరెంట్ అకౌంట్ల విషయానిస్తే ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.50 లక్షల వరకు లావాదేవీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవచ్చు. ఆ పరిమితి దాటితే ఐటీ శాఖ దృష్టికి వెళుతుంది. అకస్మ?త్తుగా మీ అకౌంట్లో పెద్ద మొత్తంలో డబ్బు జమ కావడం, విత్ డ్రా కావడం లాంటి వాటిపై ఐటీ శాఖ నిఘా ఉంటుంది దీంతో మీ అకౌంట్లో పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు నిర్వహిస్తుంటే వాటికి సంబంధించిన ఆధారాలను భద్రపర్చుకోండి. ఇక కరెంట్ అకౌంట్ల విషయానిస్తే ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.50 లక్షల వరకు లావాదేవీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవచ్చు. ఆ పరిమితి దాటితే ఐటీ శాఖ దృష్టికి వెళుతుంది. అకస్మ?త్తుగా మీ అకౌంట్లో పెద్ద మొత్తంలో డబ్బు జమ కావడం, విత్ డ్రా కావడం లాంటి వాటిపై ఐటీ శాఖ నిఘా ఉంటుంది. చీమీ ఐటీఆర్‌లో సరైన సమాచారం ఇచ్చి మీ ఆదాయ వనరులు స్పష్టంగా ఉంటే ఎలాంటి ఐటీ నోటీస్ అందదు. మీకు వచ్చే ఆదాయానికి, మీ అకౌంట్లో జమ అయ్యే సొమ్ము సరిపోలకపోతే నోటీసులు రావొచ్చు. పదే పదే పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు నిర్వహిస్తే నోటీస్ వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ఐటీఆర్ ఫైల్ చేయకుండా పెద్ద ట్రాన్సాక్షన్లు జరిపితే ఐటీ శాఖ నుంచి సమస్యలు రావొచ్చు. అకస్మ?త్తుగా ఏమైనా అనుమానాస్పద లావాదేవీలు జరిపితే ఐటీ నోటీసులు వచ్చే అవకాశం ఉంటుంది మీ ఐటీఆర్‌లో సరైన సమాచారం ఇచ్చి మీ ఆదాయ వనరులు స్పష్టంగా ఉంటే ఎలాంటి ఐటీ నోటీస్ అందదు. మీకు వచ్చే ఆదాయానికి, మీ అకౌంట్లో జమ అయ్యే సొమ్ము సరిపోలకపోతే నోటీసులు రావొచ్చు. పదే పదే పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు నిర్వహిస్తే నోటీస్ వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ఐటీఆర్ ఫైల్ చేయకుండా పెద్ద ట్రాన్సాక్షన్లు జరిపితే ఐటీ శాఖ నుంచి సమస్యలు రావొచ్చు. అకస్మ?త్తుగా ఏమైనా అనుమానాస్పద లావాదేవీలు జరిపితే ఐటీ నోటీసులు వచ్చే అవకాశం ఉంటుంది.

# ఆధార్ ఇంట్లో మర్చిపోయారా.. మీ వాట్సప్‌లోనే సులువుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. ఈ నెంబర్‌కు మెస్సేజ్ చేస్తే..




మీకు అర్జంట్‌గా ఆధార్ కార్డు అవసరం పడిందా.. కానీ మీ దగ్గర అందుబాటులో లేదా.. అయితే ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. మీ వాట్సప్ నుంచే సులువుగా డౌన్ లోడ్ చేసుకుని ఉపయోగించుకోవచ్చు. నిమిషాల్లోనే ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఎలా అంటే..ూఖఙష్టుఖతీ ఖతీఃః ఆధార్ ఇంట్లో మర్చిపోయారా..? మీ వాట్సప్‌లోనే సులువుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. ఈ నెంబర్‌కు మెస్సేజ్ చేస్తే..ఆధార్ ఎప్పుడు అవసరం పడుతుందో తెలియదు. దీంతో చాలామంది తమ వెంటే ఎల్లప్పుడూ క్యారీ చేస్తూ ఉంటారు. వ్యాలెట్‌లో ఆధార్ కార్డు అందుబాటులో ఉంచుకుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ సర్వీస్, సేవలు పొందేందుకు ఈ కార్డు తప్పనిసరిగా మారింది. ఈ కారణం వల్ల నిరంతరం మన జేబులో ఉంచుకోవాల్సి వస్తోంది. కొంతమంది ఇంట్లో ఆధార్ కార్డు పెట్టి మర్చిపోతుంటారు. ఇలాంటి సమయంలో ఆధార్ అవసరమైతే ఇంటికి వెళ్లడం లేదా కుటుంబసభ్యులు ఫొటో తీసి పంపించడం లాంటివి అవసరం లేదు. మీరే స్వయంగా వాట్సప్ ద్వారా నిమిషాల వ్యవధిలోనే ఈ-ఆధార్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ ప్రాసెస్ ఎలా అనేది ఇప్పుడు చూద్దాం.

## వాట్సప్ ద్వారా ఆధార్ డౌన్‌లోడ్ చేసుకోవడం ఎలా?

-మందుగా o91-9013151515 నంబర్‌ను మీ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి

-అనంతరం వాట్సప్ ఓపెన్ చేసి ఆ నెంబర్‌కు హాయ్ లేదా నమస్తే అని మెస్సేజ్ పంపాలి

-ఆ తర్వాత వచ్చే ఆప్షన్లలో డిజిలాకర్ సర్వీసెస్ ఎంచుకోవాలి

-డిజిలాకర్ వివరాలతో లాగిన్ అవ్వాలి

-డిజిలాకర్ లాగిన్స్ లేకపోతే ముందుగా వాటిని సృష్టించుకోవాలి. డిజిలాకర్ వెబ్ సైట్ లేదా యాప్ ద్వారా క్రియేట్ చేసుకోవచ్చు

-ఆ తర్వాత ఆధార్ నెంబర్ నమోదు చేయాలి

-ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయాలి

-అనంతరం డిజిలాకర్‌లో మీ పత్రాల జాబితా కనిపిస్తుంది. అందులో ఆధార్ ఆప్షన్ ఎంచుకోవాలి

-అనంతరం పీడీఎఫ్ ఫార్మట్‌లో మీ ఆధార్ వస్తుంది

-దానిని డౌన్ లోడ్ చేసుకుని ఎక్కడైనా ఉపయోగించుకోవచ్చు.

## ఏవేవి అవసరం..

ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఉండాలి. అలాగే డిజిలాకర్ అకౌంట్ కలిగి ఉండాలి. ఆ డాక్యుమెంట్ డిజిలాకర్‌లో సేవ్ చేస్నుని ఉండాలి. అక్కడ సేవ్ చేసి ఉండకపోతే మీరు డౌన్ లోడ్ చేసుకోలేరు. ఇక వాట్సప్ ఇంటర్ ఫేస్ ద్వారా ఒకసారి ఒక పత్రాన్ని మాత్రమే డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌తో పాటు పాన్ లాంటివి ఒకేసారి డౌన్ లోడ్ చేసుకోలేరు. చాలామందికి ఈ ఆప్షన్ ఉందని తెలియక ఉపయోగించుకోలేకపోతున్నారు. చాలామంది యూఐడీఏఐ వెబ్ సైట్ లేదా ఆధార్ యాప్‌లోకి వెళ్లి ఈ-ఆధార్ డౌన్ లోడ్ చేసుకుంటారు. కానీ అలాంటి అవసరం లేకుండా వాట్సప్‌లోనే సులువుగా ఈ ప్రక్రియ ఉపయోగించి డౌన్ లోడ్ చేసుకోవచ్చు. రెండు, మూడు నిమిషాల్లోనే ఈ పని పూర్తవుతుంది. ఈ-ఆధార్‌ను ఎక్కడైనా ఉపయోగించుకోవచ్చు.

సీమకిరణం
నంద్యాల
కర్నూలు
తెలుగు దినపత్రిక



## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ రెండో జాబితా



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా ప్రకటించింది. మరో 23 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) సమావేశం తర్వాత రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య వివాదంగా మారిన నాగ్‌పూర్ సౌత్ సీటు కాంగ్రెస్‌కు దక్కింది. ఈ నియోజకవర్గం నుంచి గిరీష్ కృష్ణరావు పాండవ్ బరిలోకి దిగనున్నారు. కాగా, తొలి జాబితాలో 48 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. వీరిలో 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు. తాజాగా 23 మందితో రెండో జాబితా రిలీజ్ చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు 71 మంది అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు మహారాష్ట్రలో ప్రతిపక్ష కూటమి అయిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. శనివారం సాయంత్రంలోగా భాగస్వామ్య పక్షాల మధ్య తుది సీట్ల పంపకం ఖరారవుతుందని పేర్కొంది. కాగా, మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది.

## జీఐఎస్‌కు ససేమిరా సర్వేకు అడుగడుగునా వ్యతిరేకత


**అనుమానాలను నివృత్తి చేయడంలో బల్దియా విఫలం**

**మూడు నెలలు గడిచినా.. 15వేల ఆస్తులు మాత్రమే గుర్తింపు**

**రాబోయే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు అసాధ్యమే..**

**అభిప్రాయపడుతున్న నిపుణులు**

**అందరి ఆమోదం తర్వాతే సర్వే చేయాలని డిమాండ్**




బీ గ్రేటర్‌లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జీఐఎస్) సర్వేకు ప్రజల నుంచి అడుగడుగునా వ్యతిరేకత ఎదురువుతున్నది. 'ఇంటికి సంబంధించిన వివరాలు బల్దియా వద్ద ఉన్నాయి. ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నాం'.. మళ్లీ సమాచారం కావాలం'టూ.. రావడంపై ప్రజలు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎందుకు సర్వే చేస్తున్నారో అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం, అనుమానాలను నివృత్తి చేయకపోవడంతో ప్రజలు సహకరించడం లేదు. సర్వేకు అడ్డంకులు వస్తుండటంతో నిర్ణీత గడువులోగా లక్ష్యం దాటడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి, అందరి ఆయోదం తర్వాతే సర్వే ప్రక్రియ చేపట్టాలని నిపుణులు చెబుతున్న మాట. జీహెచ్‌ఎంసీ పరిధిలో జీఐఎస్ సర్వే ప్రక్రియ ఈ ఏడాది జూలై 30న ప్రారంభించారు. ఈ జీఐఎస్ సర్వేకు జీహెచ్‌ఎంసీ దాదాపు రూ. 21 కోట్లు ఖర్చు చేస్తున్నది. గ్రేటర్ పరిధిలో ప్రతి ఆస్తిని, నిర్మాణాన్ని, ఖాళీ ప్లాట్లను, నివాసాలను, వ్యాపార భవనాలను గుర్తించి.. మ్యాపింగ్ చేసేందుకు గరిష్ఠంగా 18 నెలల గడువు తీసుకుని 20 లక్షల ఆస్తులను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే గడిచిన మూడు నెలల్లో 15వేల ఆస్తులను మాత్రమే లెక్కించినట్టు అధికారులు చెబుతున్నారు. మూడు నెలల్లో కనీసం 15వేల ఆస్తుల గుర్తింపునకే పరిమితమైతే వచ్చే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతున్నది. ఈ సర్వేపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతో ఈ ప్రక్రియ కేవలం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని ప్రాంతాల్లో సర్వే చేశారు..? ఎన్ని ఆస్తులను గుర్తించారు? డ్రోన్ సర్వేలు ఎక్కడెక్కడ చేశారు? ఇంటింటి సర్వేలు ఏ ప్రాంతాల్లో పూర్తి చేశారు..? అనేది గోప్యంగా ఉంచడం మరిన్ని అనుమానాలకు తావిస్తున్నది.


### ఇంటింటికీ డిజిటల్ డోర్ నంబర్లు


ఇంటింటికీ ప్రత్యేకంగా డిజిటల్ డోర్ నంబర్లు ఇస్తామని, దానిపై క్యూఆర్ కోడ్ వల్ల ఆ ఇంటికి లేదా వీధిలో ఎలాంటి సేవలు అందుతాయనే విషయాలు క్షణాల్లో తెలిసిపోతాయని చెప్పారు. డోర్ టు డోర్ సర్వేలో అవసరమైన సపోర్ట్ డాక్యుమెంట్లతో పాటు ప్రాపర్టీస్, యుటిలిటీస్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్స్‌కు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే సేకరిస్తారని స్పష్టం చేశారు. కాగా, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు. సర్వేకు వచ్చిన అధికారులు, సిబ్బంది జీహెచ్‌ఎంసీకి సంబంధించిన వారేనా? లేదంటే ప్రైవేట్ వ్యక్తులా? అన్న కోణంలో కొందరు? సమగ్ర వివరాలు ఇస్తే ..ఆస్తిపన్ను భారం మరింత పడుతుందని మరికొందరు? జీహెచ్‌ఎంసీ వద్ద వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ ఎందుకు అడుగుతున్నారని మరికొందరు సర్వేకు దూరంగా ఉంటున్నారు.

### ఫిజికల్ సర్వేకు ప్రజలు దూరం

అర్బన్ ప్లానింగ్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ మెరుగుపరిచేందుకు జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని ఆస్తులు, యుటిలిటీస్ మ్యాప్ చేయడానికి ఇంటిగ్రేటెడ్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం సర్వేను నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జీఐఎస్‌తో బల్దియా మొత్తాన్ని డ్రోన్ ద్వారా సర్వే చేసి రికార్డు చేస్తున్నామని, దీంతో ప్రభుత్వ భూములు, చిన్న, పెద్ద రోడ్లు, చెరువులు, సరస్సులు ఇలా సిటీ మొత్తం మ్యాపింగ్ జరుగుతుందన్నారు. డ్రోన్ సర్వే పూర్తయ్యాక ప్రతి అంశం మ్యాపింగ్ ఉంటుందని, తద్వారా వీధుల్లో విద్యుత్ దీపాల దగ్గరి నుంచి చెత్త సేకరణ వరకు ప్రతి అంశం జీహెచ్‌ఎంసీకి సమగ్ర వివరాలు అందుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఆస్తిపన్ను మదింపులోనూ చాలా సులభతరం అవుతుందని పేర్కొంటున్నారు.

## సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు





అన్నంతపని చేసింది. ఇరాన్‌పై ప్రతికారేచ్ఛతో రగిలిపోతున్న టెల్అవీవ్.. టెహ్రాన్‌పై బాంబులతో విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన సైనిక స్థావరాలే లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున నుంచి ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్నాయి. టెహ్రాన్‌తోపాటు సమీప స్థావరాలపై పలు పేలుళ్లు జరిగినట్లు అక్కడి మీడియా వార్తలు వెల్లడించింది. ఈనెల 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దాదాపు 200 మిసైల్స్‌ను టెల్అవీవ్‌పై ప్రయోగించింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ అప్పట్లోనే ప్రతిజ్ఞ చేసింది. తాజాగా ఇరాన్‌పై ఐడీఎఫ్ ఎదురుదాడులతో విరుచుకుపడుతున్నది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ తరచూ దాడులకు దిగుతున్నది, ప్రతీకరంగా ఎదురు దాడులు ప్రారంభించామని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ప్రస్తుతం ఇరాన్‌లోని సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఖచ్చితమైన దాడులు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ చేసిన దాడులకు ప్రతిస్పందనగా ఐడీఎఫ్ దాని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రపంచంలోని అన్ని సార్వభౌమ దేశాల మాదిరిగానే ఇజ్రాయెల్‌కు ప్రతిస్పందించే హక్కు, బాధ్యత తమకు ఉందన్నారు. మా దేశాన్ని, ప్రజలను రక్షించుకునేందుకు ఏదైనా చేస్తామని స్పష్టం చేశారు. కాగా, ఇరాన్‌పై ప్రతీకారంగా ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని అమెరికాకు చెందిన ఓ అధికారి వెల్లడించారు. అయితే ఈ దాడులకు సంబంధించి అమెరికాకు ముందే సమాచారం ఉన్నట్లు సమాచారం. ఇక వైమానిక దాడుల నేపథ్యంలో ఇరాక్ తన విమానాశ్రయాల్లో రాకపోకలను నిలిపివేసింది.

# రోజూ ఉదయాన్నే ఒక కప్పు బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగితే



బూడిద గుమ్మడికాయల గురించి అందరికీ తెలిసిందే. చాలా మంది ఇవి కేవలం దిష్టి తీసేందుకే పనికొస్తాయని అనుకుంటారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయలను మనం తినవచ్చు. కొందరు వీటితో పలు రకాల వంటకాలను కూడా చేస్తుంటారు. బూడిద గుమ్మడికాయలను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. వీటి జ్యూస్‌ను కూడా తీసి తాగవచ్చు. చైనా, ఇండియాలలో ఈ కాయలను ఎక్కువగా పండిస్తారు. ఈ క్రమంలోనే రోజూ బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అనేక వ్యాధులను తగ్గించడంలో ఈ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక పోషకాలను పొందవచ్చు.

### పోషకాలకు నెలవు..

బూడిద గుమ్మడికాయల్లో క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం, జింక్, విటమిన్ సి, బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. అలాగే అల్సర్లను నయం చేసే అల్సర్ ఇన్‌హిబిషన్ లక్షణాలు కూడా ఈ కాయల్లో ఉంటాయి. అదేవిధంగా యాంటీ యాంజియోజెనిక్, రెనాల్ ప్రొటెక్షన్, యాంటీ డయేరియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, అనాల్జెసిక్ గుణాలు, యాంటీ డయాబెటిక్, యాంటీ డిప్రెసెంట్ లక్షణాలు కూడా బూడిద గుమ్మడికాయల్లో ఉంటాయి. అందువల్ల మనల్ని రోగాల బారి నుంచి రక్షించడంలో ఈ కాయలు అద్భుతంగా పనిచేస్తాయని వైద్యులు చెబుతున్నారు.

### పైల్స్ నుంచి ఉపశమనం..

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. శరీరంలోని శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా చురుగ్గా పనిచేస్తారు. బూడిద గుమ్మడికాయకు చలువ చేసే గుణం ఉంటుంది. కనుక దీని జ్యూస్‌ను తాగితే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. దీంతో శరీరం చల్లగా మారుతుంది. పైల్స్ సమస్య ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో పనిచేస్తుంది. పైల్స్ దెబ్బకు తగ్గుముఖం పడతాయి. ఈ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల మలబద్దకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, కడుపులో మంట, నొప్పి తగ్గుతాయి.

### ఎలాగైనా తాగవచ్చు..

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది కనుక కఫం ఎక్కువగా తయారయ్యేవారు, దగ్గు, జలుబు సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగకపోవడమే మంచిది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రకరకాలుగా తయారు చేసుకుని తాగవచ్చు. ఇందులో నిమ్మరసం, ఉప్పు, పుదీనా రసం, కొత్తిమీర రసం కలిపి తాగవచ్చు. లేదా ఈ జ్యూస్‌క్షల పుచ్చకాయ రసం, నీళ్ళ, పెరుగు, తేనె కలిపి జ్యూస్‌లా చేసి తాగవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో పెరుగు, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి, జీలకర్ర పొడి కలిపి తీసుకోవచ్చు. లేదా ఈ జ్యూస్‌లో నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పు కలిపి తాగవచ్చు. ఇలా పలు రకాలుగా బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తీసుకోవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించండి రిజల్ట్ మీరే చూస్తారు

ఆరోగ్యంగా ఉండాలంటే డైట్‌ను కచ్చితంగా పాటించాలి. మనం పాటించే డైట్ వల్లే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అయితే హైబీపీని తగ్గించుకునేందుకు కూడా డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. హైబీపీ అనేది ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా వస్తోంది. అలాంటి వారు డాష్ డైట్‌ను పాటిస్తే ఫలితం ఉంటుంది. దీన్నే డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్ (%ణూూ౧%) అని కూడా అంటారు. ఈ డైట్ ప్రస్తుతం బాగా ట్రెండ్ అవుతోంది. హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించాలని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. ఇక ఈ డైట్‌ను ఏమిటో, ఇందులో భాగంగా ఎలాంటి ఆహారాలను తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.




### ప్రాసెస్డ్ ఫుడ్స్ తినకూడదు..

డాష్ డైట్ అనేది ప్రాసెస్ చేయబడిన ఆహారాలకు దూరంగా ఉండాలనే నియమాన్ని సూచిస్తుంది. ఈ డైట్‌ను పాటించే వారు అలాంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు. అందుకు బదులుగా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, ప్రోటీన్లు ఉండే ఆహారాలు, ఆరోగ్యకరమైన కొవ్వులను తినాలని ఈ డైట్ సూచిస్తుంది. ఇందులో భాగంగా చక్కెర తీసుకోవడాన్ని తగ్గించాలి. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను, సోడియం ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవడం మానేయాలి. అప్పుడు డాష్ డైట్ పాటించినట్లు అవుతుంది.

### తృణ ధాన్యాలను ఎక్కువగా తినాలి..

ఈ డైట్‌లో భాగంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఇవి బీపీని తగ్గిస్తాయి. అన్ని విధాలుగా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. తృణ ధాన్యాలను తినడం కూడా డాష్ డైట్‌లో ఒక భాగం. తృణ ధాన్యాలను రోజువారి ఆహారంలో కచ్చితంగా తీసుకోవాలి. ముఖ్యంగా బ్రౌన్ రైస్, క్వినోవా, గోధుమలతో చేసిన బ్రెడ్‌ను తినాల్సి ఉంటుంది. ఈ ఆహారాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి.


### అనారోగ్యకరమైన కొవ్వులను తీసుకోవద్దు..

డాష్ డైట్‌లో భాగంగా లీన్ ప్రోటీన్లను ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. అంటే చికెన్, చేపలు, బీన్స్, నట్స్ అన్నమాట. అదేవిధంగా మటన్ తినడం తగ్గించాలి. అలాగే కొవ్వు ఎక్కువగా ఉండే పాలు, పెరుగు తీసుకోరాదు. దీంతోపాటు గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరిచే ఆహారాలను తినాలి. ఇక డాష్ డైట్ ప్రధాన ఉద్దేశం ఏమిటంటే.. సోడియంను దాదాపుగా చాలా వరకు తగ్గించాలి. సోడియం తీసుకోవడాన్ని పూర్తిగా తగ్గిస్తే బీపీ తగ్గుతుంది. దీంతో హైబీపీ నియంత్రణలో ఉంటుంది. ఇలా డాష్ డైట్‌ను పాటించడం వల్ల హైబీపీని ఎవరైనా సరే సులభంగా కంట్రోల్ చేయవచ్చు. ఇక హైబీపీ కంట్రోల్ అవ్వాలంటే బరువును నియంత్రణలో ఉంచుకోవాల్సి ఉంటుంది. గుండె ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. బీపీ, షుగర్ రెండూ ఉన్నవారు షుగర్‌ను కూడా కంట్రోల్ చేయాలి. దీంతో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

# సైకిలే ఆమె ప్రపంచం







సైకిల్ తొక్కడం పిల్లలకు సరదా. యువతకు సాహసం. పెద్దలకు ఆరోగ్యం. అమెరికా అమ్మాయి లేల్ విల్‌కాక్స్‌కి సైకిలే ప్రపంచం. స్నేహం, సాహసం, ప్రేమ, ప్రయాణం, జీవితం.. తనకన్నీ సైకిలే అంటుందామె. అబ్బాయి ప్రేమలో పడి సైక్లింగ్ అలవాటు చేసుకున్న ఆ అమ్మాయి.. బ్రేకప్ అయినా సైకిల్ రైడ్‌ని బ్రేక్ లేకుండా సాగించింది. అదే సైకిల్‌పై ప్రపంచాన్ని చుట్టొచ్చి గిన్నిస్ రికార్డులకెక్కింది! ఆ సాహస ప్రేమగాథే ఈ సైకిల్ రైడ్! లేల్ విల్‌కాక్స్ అమెరికాలోని అలస్కాలో పుట్టి పెరిగింది. నేచురల్ సైన్స్, ఫ్రెంచ్ సాహిత్యంలో బ్యాచ్‌లర్ డిగ్రీ చదివింది. పదిహేనేండ్ల కిందట నికొలస్ కమన్ అనే అబ్బాయి ఆమెకు పరిచయమయ్యాడు. అతని ప్రేమలో పడింది. అతనితోపాటే సైకిల్ ప్రేమలోనూ పడింది. ప్రేమ, సైకిల్ రైడ్ రెండే ప్రపంచం అన్నట్టుగా సాగిపోయారిద్దరూ. ప్రేమికుడితో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టింది. ప్రేమలో అలా సాగిపోతున్న ఆ జంట లక్ష్యం.. లక్ష మైళ్ల దూరం కలిసి ప్రయాణించడం. అందుకోసం 30కి పైగా దేశాలు పర్యటించాలని అనుకున్నారు. అమెరికాలోని కొన్ని నగరాల్లో సైకిళ్లపై విహరించారు. ఈ ప్రయాణంలో పాఠశాల పిల్లల కోసం సైకిళ్లను సేకరించడం, విద్యార్థులకు సైకిల్ మరమ్మతులు నేర్పించడం లాంటివి చేసేవారు. ఈ క్రమంలో విల్‌కాక్స్ %ఒతీఖుఅం ూ౨% 2016 పోటీల్లో పాల్గొంది. పోటీలో భాగంగా అమెరికా పశ్చిమ తీరం నుంచి బయలుదేరి తూర్పు తీరానికి చేరుకోవాలి. 4,400 మైళ్ల దూరాన్ని 18 రోజుల్లో అలవోకగా పూర్తి చేసింది విల్‌కాక్స్. సైక్లిస్టులు ధరించే ప్రత్యేకమైన దుస్తులు లేకుండా, సాధారణ డ్రెసింగ్‌తో పోటీపడ్డ ఆమె గెలుపును చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ రైడ్‌ను పూర్తి చేసిన తొలి మహిళగా, గెలిచిన మొదటి అమెరికన్‌గా రికార్డ్ సృష్టించింది. ఆ తర్వాత లెక్కలేనన్ని సైకిల్ రైడ్స్‌లో గెలిచింది. ఎంత గెలిచినా ప్రపంచ సైకిల్ యాత్ర చేయాలన్న కోరిక తీరలేదు. ఆ లక్ష్యం కోసం ప్రణాళికలు రూపొందించుకుని సాగుతున్న విల్‌కాక్స్, కమన్ జోడీ 2017లో విడిపోయింది. ఉత్సాహంగా సాగిన వాళ్ల ప్రయాణానికి బ్రేక్ పడింది.

### ప్రపంచ యాత్ర

కమన్‌తో ప్రేమ చెడినా అతని వల్ల అలవడిన సైకిల్ రైడ్‌ని విల్‌కాక్స్ వదిలిపెట్టలేదు. చికాగో నగరంలో మే 26న ప్రపంచ సైకిల్ యాత్రను మొదలుపెట్టింది. 1,268 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యూయార్క్ చేరుకొని తొలి లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ఆ తర్వాత ఐరోపా యాత్ర కోసం విమానంలో బయలుదేరి పోర్చుగల్‌లో వాలింది. అక్కడి నుంచి తూర్పు దిశగా సవారీ చేస్తూ స్పెయిన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ, ఆస్ట్రియా, స్లొవేకియా, క్రొయేషియా, బోస్నియా, సెర్బియా, బల్గేరియా, టర్కీ, జార్జియా దేశాల మీదుగా సైకిల్ యాత్ర కొనసాగించింది. రెండో దశలో 7,683 కిలోమీటర్ల భారీ దూరాన్ని సులభంగా దాటేసింది. అంతే ఆత్మవిశ్వాసంతో ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టింది. జూలై మాసమంతా ఆ దేశంలోనే గడిపింది. తర్వాత న్యూజిలాండ్‌కు చేరుకొని వారంలో అక్కడ పర్యటన ముగించింది. అక్కడి నుంచి ఉత్తర అమెరికా బయలుదేరింది. అలస్కాలోని ఆంకోరేజ్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించింది. ఆంకోరేజ్ నుంచి పశ్చిమ కెనడాకు దిగువగా తీర ప్రాంతంలో సైకిల్ యాత్ర సాగిస్తూ లాస్ ఏంజెల్స్ మీదుగా మొట్టమొదట తాను బయలుదేరిన చికాగోకు చేరుకుంది. ఇలా సెప్టెంబర్ 11న ప్రపంచ సైకిల్ యాత్రను ముగించింది.

### ప్రేమ యాత్ర

108 రోజుల 12 గంటల 12 నిమిషాల సుదీర్ఘమైన ప్రయాణంలో 18,125 మైళ్లు ప్రయాణించింది విల్‌కాక్స్! రోజుకు సగటున 166 మైళ్ల దూరం ప్రయాణం చేసిందంటే ఆమె సంకల్ప బలాన్ని అర్థం చేసుకోవచ్చు. కొండ ప్రాంతాలు, ఎగుడు దిగుడు దారుల్లోనూ మొక్కవోని దీక్షతో ప్రయాణం సాగించింది. మంచి రోడ్డు మార్గం ఉన్న రోజు 200 మైళ్ల దూరాన్ని అలవోకగా సైక్లింగ్ చేశానని విల్‌కాక్స్ చెప్పుకొచ్చింది. ఈ సుదీర్ఘ ప్రయాణంతో సైకిల్‌పై ప్రపంచాన్ని వేగంగా చుట్టొచ్చిన మహిళగా ఆమె ప్రపంచ రికార్డు నెలకొల్పింది. స్కాటిష్ సైక్లిస్ట్ జెన్నీ గ్రహమ్ ఆరేండ్ల క్రితం%ొ% 124 రోజుల 11 గంటలు సైకిల్‌పై ప్రయాణించి గిన్నిస్ రికార్డుల కెక్కింది. ఆ రికార్డుని విల్‌కాక్స్ అధిగమించి చరిత్రకెక్కింది. 38 సంవత్సరాల వయసులో ఈ రికార్డ్ సాధించడం మరో అద్భుతం.

### సైకిల్ సవారీ అంటే సుదూర

ప్రయాణమే కాదు.. అదో సాహసం. ఎత్తయిన పర్వతాలు, లోతట్టు ప్రాంతాలు, మంచు ఎడారులు, తుఫానులు, దుర్గమ అరణ్యాలు, నదులు దాటేందుకు ఎన్నో సాహసాలు చేస్తూ రాత్రీ పగలు ప్రయాణించాలి. అలసట తప్ప భీతి లేని ఈ ప్రయాణంలో ఆమెకు మరో తోడు దొరికింది. రిగులే అనే ఫొటో జర్నలిస్ట్‌ని వివాహమాడింది. ఆయన కూడా ఆమెతో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టాడు. విల్‌కాక్స్ సైకిల్ యాత్రలను డాక్యుమెంటరీలు తీసి భార్యపై ప్రేమను చాటుకున్నాడు.

### హిమాలయాల కన్నా ఎత్తు

సముద్రాలు, అగ్ని పర్వతాలు, ఎడారులతో ఉన్న భూమిపై ఒకచోట నుంచి బయలుదేరి ప్రపంచమంతా సైకిల్‌పై చుట్టి రావడం సాధ్యం కాదు. కాబట్టి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సైకిల్ యాత్రికులకు కొన్ని మినహాయింపులు ఇచ్చింది. ఒక ఖండం నుంచి మరో ఖండానికి ప్రయాణించడానికి ఇతర ప్రయాణ మార్గాలు ఎంచుకునే వెసులుబాటు కల్పించింది. కానీ, మొత్తం యాత్ర 18,000 మైళ్ల దూరానికి తగ్గ కూడదు. ఉత్తర, దక్షిణ ధృవ సమీప ప్రాంతాల మధ్య సైకిల్ యాత్ర కొనసాగించాలనే నిబంధనా ఉంది. ఈ షరతులకు అనుగుణంగా తన ప్రపంచ యాత్ర లక్ష్యాన్ని నిర్దేశించుకుని సునాయాసంగా విల్‌కాక్స్ లక్ష్యం చేరుకుంది. గిన్నిస్ రికార్డులకెక్కింది. విల్‌కాక్స్ ప్రపంచ యాత్ర ద్వారా దూరంతోపాటు భూగోళాన్ని కింది నుంచి పైకి ఎగబాకిందని చెప్పాలి. అలా గుండ్రంగా ఉన్న భూమిపై ఆమె 6,29,880 అడుగుల ఎత్తుకు సైకిల్‌పై ఎగబాకింది! ఈ ఎత్తు హిమాలయాల కంటే 21 రెట్లు ఎక్కువన్నమాట. ఆశ్చర్యంగా ఉంది కదా!

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com